RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -105 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 29 జనవరి 2025



# శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్



తిరుమల,ఆంధ్ర ప్రగతి జనవరి 28: శ్రీవారిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ మంగళవారం దర్శించుకున్నారు. బుధవారం జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్‌ని ప్రయోగించనున్న నేపథ్యంలో ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. నారాయణన్‌కు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. వెంకన్నను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం కొత్త మైలురాయిని చేరుకోబోతున్నట్లు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. 1979లో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో మ్నొదటి ప్రయోగం నిర్వహించగా.. బుధవారం నిర్వహించే ప్రయోగం వందోదని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్ అంతరిక్షంలోకి పంపడం ద్వారా నావిగేషన్‌ను సులభంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుందని నారాయణన్ చెప్పారు. ఇప్పటివరకూ 433 విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. రూ.4 వేల కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ఫ్యాడ్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రయోగానికి ఈ లాంచ్ ఫ్యాడే ఉపయోగించనున్నట్లు నారాయణన్ తెలిపారు.

........................................................................

# మంత్రి నారా లోకేష్‌కు అవమానం

## వివాదాస్పందంగా అధికారుల తీరు

అమరావతి,ఆంధ్ర ప్రగతి జనవరి 28: గుంటూరు జిల్లా డీఆర్‌సీ సమావేశంలో ఏపీ మంత్రి నారా లోకేష్‌కు అవమానం జరిగింది. సమావేశంలో అధికారులు వ్యవహరించిన తీరు సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. ఉద్యోగుల కాళ్ల వద్ద మంత్రి లోకేష్ నేమ్ ప్లేట్ ఉండటం చర్చనీయాంశంగా మారింది. వేదికపై ఉండాల్సిన రాష్ట్ర మంత్రి నేమ్‌ప్లేట్ ఉద్యోగుల కాళ్ల దగ్గర ఉంచారు. దీంతో కలెక్టరేట్ ఉద్యోగుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో సమీక్ష మండలి సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా మంత్రిగా ఉన్న లోకేష్ ఈ సమావేశానికి రాలేదు. డయాస్ మీద లోకేష్ పేరుతో ఉండాల్సిన నేమ్‌ప్లేట్‌ను తీసి ఉద్యోగస్తుల కాళ్ల వద్ద పెట్టారు అక్కడి సిబ్బంది. దీన్ని చూసి తోటి ఉద్యోగులు, మీడియా సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ, మంత్రిగా ఉన్న లోకేష్ సమావేశానికి హాజరుకానంత మాత్రాన డయాస్ మీద నుంచి ఆయన నేమ్‌ప్లట్‌ను తీసి ఉద్యోగుల కాళ్ల వద్ద పెట్టడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీనిపై ఉద్యోగులు ఎలాంటి సమాధానం చెబుతారో చూడాలి.

# రాజ్యాంగాన్ని విశ్వసించని వారికి పద్మ అవార్డు ఎలా ఇస్తారు..?

## నక్సలైట్లతో ఎంతోమందని పోలీసులను బలితీసున్నాడు : ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్దన్



అమరావతిఆంధ్ర ప్రగతి జనవరి 28:గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వాలన్న అంశంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య రెండు మూడు రోజులుగా వాగ్వాదం జరుగుతుంది. నక్సల్ భావజాలం ఉన్న వ్యక్తికి అవార్డులు ఎలా ఇస్తారని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నిస్తుంటే.. గద్దర్‌కు అవార్డు ఎందుకు ఇవ్వరని సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను నిలదీస్తూనే ఉన్నారు. పద్మ అవార్డుల ఎంపికై తెలంగాణలో మొదలైన ఈ చిచ్చు ఇప్పుడు ఆంధ్రాకు కూడా పాకింది. గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయడంపై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్దన్ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని విశ్వసించని వ్యక్తికి పద్మ పురస్కారం ఎలా ఇస్తారని నిలదీశారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేస్తే.. గద్దర్ మాత్రం నక్సలైట్లతో కలిసి ఎంతోమందిని హత్య చేయించారని విష్ణువర్దన్ రెడ్డి ఆరోపించారు. గద్దర్‌ను ఎల్‌టీటీ ప్రభాకరన్, నయీమ్‌తో పోల్చారు. అనేక మంది పోలీసులను చంపిన కేసులో కోర్టులకు తిరగలేనని రాష్ట్రపతికి గద్దర్ లేఖ రాసుకున్నారని గుర్తుచేశారు. గద్దర్ కుమార్తె వెన్నెల ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు కాబట్టి గద్దర్‌కు పద్మ పురస్కారం ఇవ్వాలా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. రాజీవ్‌గాంధీని చంపిన వారికి కూడా పద్మ పురస్కారం ఇవ్వమంటారా అని ప్రశ్నించారు. గద్దర్‌కు ఎల్‌టీటీ తీవ్రవాదులకు తేడా లేదని వ్యాఖ్యానించారు. మాజీ మావోయిస్టు, రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన వ్యక్తికి ఏ హోదాలో పద్మ అవార్డు ఇవ్వాలని అడుగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విష్ణువర్దన్ రెడ్డి మండిపడ్డారు. ఉగ్రవాదాలకు కూడా పద్మ అవార్డులు అడుగుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పద్మ అవార్డుల గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ తెలియని వాళ్లు రేవంత్‌కు సలహాలు ఇస్తున్నట్లు ఉందని అన్నారు.

........................................................................

# వైద్యుల నిర్లక్ష్యానికి మహిళ బలి

అమరావతి,ఆంధ్ర ప్రగతి జనవరి 28:తెనాలిలో వైద్యుల నిర్లక్ష్యానికి ఓ మహిళ ప్రాణం కోల్పోయింది. కుటుంబ నియంత్రణ కోసం వచ్చిన ఆమెకు వైద్యులు ఆపరేషన్ చేశారు. అది వికటించడంతో గాజుల పావని(32) అనే మహిళ మృతి చెందింది. ఈ ఆపరేషన్ చేయడంలో వైద్యుల నిర్గక్షం స్పష్టంగా కనిపిస్తోంది. ఆపరేషన్ చేసే సమయంలో వైద్యులు చిన్న ప్రేగుకు, యూరినరీ బ్లాడర్‌కు గాయం చేశారు. దీంతో ఆమె శరీరం విషతుల్యమై షాక్‌లోకి వెళ్లింది. అప్రమత్తమైన వైద్యులు హుటాహుటిన గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ ఆమె మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని శవాగారానికి తరలించారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే పావని చనిపోయిందని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. వైద్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

### పవన్‌కల్యాణ్ ఉండగా లోకేశ్ ఏలా

# ఇస్తారు డిప్యూటీ సీఎం పదవి

## టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



అమరావతి,ఆంధ్ర ప్రగతి జనవరి 28:నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని టీడీపీ కార్యకర్తలు చేస్తున్న డిమాండ్‌పై టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని డిమాండ్ చేయడం సరికాదని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో బుచ్చయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉన్నారని తెలిపారు. అలాంటప్పుడు లోకేశ్‌కు డిప్యూటీ సీఎం ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కోసం లోకేశ్ ఎంతగానో కష్టపడ్డారని.. అందుకు సముచిత స్థానం ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వంలో పెట్టుబడిదారులు పారిపోయారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. కూటమిపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. విశాఖ, రాయలసీమ కేంద్రాలుగా పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో ఏపీ, తెలంగాణ ముందుకు వెళ్తున్నాయని అన్నరు. ఉమ్మడి ఆస్తుల విషయంలో ఇంకా క్లారిటీ రావాల్సి ఉందని చెప్పారు. మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిపై గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖ కేంద్రంగా విజయసాయిరెడ్డి దోపిడీ చేశారని మండిపడ్డారు. వేల ఎకరాలు, లక్షల కోట్లు దోచుకున్న వ్యక్తి విజయసాయి రెడ్డి అని అన్నారు. ఏ2గా ఉన్న విజయసాయి కేసుల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేశారని మండిపడ్డారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎవరికైనా సరే శిక్ష తప్పదని హెచ్చరించారు. అధికారం పోయిన తర్వాత పార్టీలో చేరిపోదామనుకుంటే.. చేర్చుకోవడం సరైనది కాదని అన్నారు. విజయసాయిని బీజేపీ చేర్చుకుంటుందని అనుకోవడం లేదని తెలిపారు. వైసీపీ రాబోయే రోజుల్లో కనుమరుగవుతుందని అభిప్రాయపడ్డారు. తొందరలోనే వైసీపీలో అందరూ సర్దుకుంటారని అన్నారు.

........................................................................

### మేము అధికారంలోకి వచ్చాక

# మీ కార్యకర్తలను కాపాడుకుంటారా..?

## వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



అమరావతి,జనవరి28(ఆర్ఎన్ఎ):కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే వైసీపీ నేతలను టార్గెట్ చేసి.. వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా నెల్లూరులో మంత్రి నారాయణ.. వైసీపీ నేతలను టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టేందుకు.. వైసీపీ నేతలు, కార్యకర్తల ఇళ్లపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాలకృష్ణారెడ్డి కొత్తగా నిర్మించిన ఇంటిని అక్రమ నిర్మాణమని కూల్చేయడమే అందుకు నిదర్శనమని అన్నారు. మంత్రి నారాయణ ఆదేశాలతో అధికారులు ఇంటిని కూల్చేయడం ఏమిటని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తారని భావించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే.. నెల్లూరులో ప్రజల ఇళ్లను కూల్చివేసి.. వారి దుఃఖానికి కారణం అవుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ఇది తగదని ఇలాంటి చర్యలను ప్రజలు ఎవరు ఉపేక్షించరని హెచ్చరించారు. నెల్లూరులో ప్రజలకు అందించే సంక్షేమ పాలన ఇదేనా అని టీడీపీని పర్వతరెడ్డి నిలదీశారు. దీనికి నారాయణ, శ్రీనివాసరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్లకాలం టీడీపీ అధికారంలో ఉండదని.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు టీడీపీ నేతలు.. వాళ్ల కార్యకర్తలను కాపాడుకోగలరా అని ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్తలపై టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని.. ఇలాంటి పరిణామాలు పునరావృతమైతే.. తెలుగుదేశం పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించాం

# నేడు మౌని అమావాస్య..

# పితృదేవతలకు ప్రీతికరం

## దానధర్మాలు..నదీ స్నానాలకు మంచి రోజు

ప్రయాగరాజ్,ఆంధ్ర ప్రగతి జనవరి 28:

ఈ నెల 29న మౌని అమావాస్య రానుంది. కుంభమేళా జరుగుతున్న వేళలో ఈ అమావాస్య ప్రత్యేకమైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి. మౌని అంటే సంస్కృతంలో మౌనంగా ఉండటం. ఈ దినాన మౌనదీక్ష పాటించాలి. ఎవరితోనూ మాట్లాడకుండా పూర్తిగా మౌనంగా ఉండాలి. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో సాధువులు, యోగసాధకులు దీన్ని పవిత్రంగా పరిగణిస్తారు. శాస్త్రాల ప్రకారం మన ఆలోచనలకు మూలబిందువు చంద్రుడు. అమావాస్య కావడంతో ఆ రోజున చంద్రుని ప్రభావం ఉండదు. అందుకనే మన నోటి నుంచి వచ్చే మాటలపై



నియంత్రణ ఉండదు. వీటి నియంత్రణకే పూర్తిగా మౌనం పాటించాలి. మన మనసుపై నియంత్రణ లేకపోతే ఏం మాట్లాడుతామో ఏం చేస్తామో తెలియదు. అందుకే పూర్తిగా మౌనంగా ఉండాలి. దీంతో అంతఃశుద్ధీకరణ జరుగుతుంది. మాటలపై నియంత్రణ ఎలా ముఖ్యమో భగవద్గీతలోని ఒక పద్యం ఇలా వివరిస్తుంది.

మానవునికి అతని మనస్సే పెద్ద సాయం చేస్తుంది. ఏ నిర్ణయమైనా మనసే మంచిదో కాదో చెబుతుంది. దీని ప్రకారంగా మనల్ని మనం బాగు చేసుకోవాల్సివుంటుంది. అంతేగాని పెడమార్గం పట్టరాదు. పరిపూర్ణమైన మనసు మిత్రుడిగా ఉంటుంది. కలుషితమైతే శత్రువుగా మారుతుంది. ఆధ్మాత్మికంగా ఈ రోజు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమంలోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయి. ఈ సమయంలో పుణ్యస్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుంది ఇంత పవిత్రదినం కావడంతో ఈ రోజే కొత్తగా నాగ సాధువుల్లో చేరేవారికి దీక్షఇస్తారు. రావిచెట్టు నీడలో దీపాలు వెలిగించి పితృదేవతలకు తర్పణం కూడా పెట్టాలి. హిందూ సంప్రదాయంలో అమావాస్యకు ప్రాధాన్యత ఉంది. ఆ రోజున విష్ణుమూర్తి, సూర్యభగవానులను పూజిస్తారు. ముఖ్యంగా పుష్య అమావాస్య లేదా మౌని అమావాస్య మరింత ప్రత్యేకమైంది. ఈ రోజున రాగిగిన్నెలో స్వచ్ఛమైన నీరు, ఎర్ర చందనం, ఎర్రటి పూలు వేసి.. ఆ నీటిని సూర్యుడికి సమర్పించాలి. పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఉపవాసం ఉండి దానధర్మాలు చేయాలి. తులసి మొక్కను పూజించి, తులసికోట చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల పిత్రు దేవతల దోషాలేమైనా ఉంటే తొలగిపోతాయి. పురాణ కథనం ప్రకారం అమావాస్య రోజున గంగమ్మ తల్లి అమృతంగా మారి ఆకాశం నుంచి కిందికి దిగివస్తుంది. ఈ రోజున గంగానదిలో స్నానం చేస్తే పరమపుణ్యమని, అలా అవకాశం లేకుంటే మరే నదిలోనైనా స్నానం చేయాలన్నది పెద్దల మాట. పుష్య అమావాస్య రోజున చేసే సత్కార్యాలకు గొప్ప ఫలితాలు లభిస్తాయి. ఈ అమావాస్యను లఘు పితృపక్షంగా పరిగణిస్తారు. ఈ రోజున భగవద్గీత పఠించాలి. రావిచెట్టుకు నీరుపోసి, దాని వద్ద దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల కూడా పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది. ఈ క్రమంలో మహా కుంభమేళా దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క, ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం.. మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు..

మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం..ప్పటికే మహా కుంభ మేళాలకు కోట్లలో తరలి వస్తున్నారు భక్తులు.ఇక మాఘ మాస మౌన అమావాస్య ఒక్కరోజే పది కోట్లకు మంచి భక్తులు తరలి వస్తారనేది అంచనా. మౌన అమావాస్య కోసం భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -105 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 29 జనవరి 2025

## సూపర్ సిక్స్ పథకాలకు ఇక శుభం కార్డే

**డబ్బులుంటేనే పథకాలు అమలని బాబు సూక్తులు**


**చంద్రబాబు వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫైర్**



**అమరావతి, జనవరి 28 ఆంధ్ర ప్రగతి :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం ఇచ్చిన ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనమని అన్నారు. మిగతా4లో...

# కష్టపడ్డ వారికే పదవులు..!!

- జూన్‌లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ
- పదవులు పొందిన వారి పనితీరు పరిశీలన
- క్షేత్రస్థాయిలో పనిచేసిన వారినే ప్రోత్సహించాలి
- పార్టీ నేతలతో టెలి కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు స్పష్టీకరణ



**అమరావతి, జనవరి 28 ఆంధ్ర ప్రగతి :** జూన్ లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికంటే.. ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చి చెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, పార్టీ ఇన్‌ఛార్జ్‌లతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

## జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్




ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడి

రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని వివరణ

చిన్నపిల్లలు, వృద్ధులపై లైంగిక దాడులు సిగ్గుపడాల్సిన విషయమన్న డీజీపీ

## 2022-24 కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయి : ఏఎస్ఈఆర్

విద్యా ప్రమాణాలపై ఏఎస్ఈఆర్ నివేదిక




# ప్రతి శనివారం నో బ్యాగ్ డే

**పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేశ్ సమీక్ష**

**ఉపాధ్యాయ బదిలీ చట్టంపై చర్చ టీచర్లకు ఇకపై ఒకే యాప్..**



**అమరావతి, జనవరి 28 ఆంధ్ర ప్రగతి :** విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' అమలు చేయబోతున్నట్లు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.పుస్తకాలు, బ్యాగుల బరువు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో విద్యార్థులకు యాక్టివిటీస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో చిన్నారుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు లోకేష్ సూచించారు.

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

- టెంపుల్ టూరిజం పట్ల నిర్లక్ష్యం
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలే ప్రోత్సహిస్తాం
- ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇది సినిమా షూటింగ్‌లకు అద్భుతమని చెప్పిన నటుడు చిరంజీవి

**రంగారెడ్డి,జనవరి 28 ఆంధ్ర ప్రగతి :** ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిగతా 4లో




# ఈ పిటిషన్‌పై ఒక్క మాట మాట్లాడిన జరిమానా వేస్తా

**సీనియర్ లాయర్ అయి ఉండి మీరేలా వస్తారని నిలదీత**

**చంద్రబాబుపై పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం... పిటిషన్ కొట్టివేత**

**అమరావతి, జనవరి 28 ఆంధ్ర ప్రగతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసులను సీబీఐకి బదిలీ చేయాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. పిటిషన్ వేసిన బాలయ్య తరపు లాయర్‌పై సుప్రీం ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది పనికిమాలని పిటిషన్ అంటూ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీనిపై ఒక్కమాట మాట్లాడినా భారీ జరిమానా విధిస్తామని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. మిగతాది 2లో...



## వచ్చే నెలలో మోదీ అమెరికాలో పర్యటిస్తారు: ట్రంప్

**మోదీతో ఫోన్ కాల్ తర్వాత మీడియాతో అమెరికా ప్రెసిడెంట్**

**భారత ప్రధానితో ఫోన్ లో సుదీర్ఘంగా మాట్లాడానని వెల్లడి**

**రెండు దేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని వివరణ**



**జనవరి 28 ఆంధ్ర ప్రగతి :** భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే నెలలో అమెరికాలో పర్యటిస్తారని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కు అభినందనలు తెలిపేందుకు మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్, మోదీల మధ్య సుదీర్ఘ సంభాషణ జరిగిందిమిగతాది 4లో...

## నేడు ఇస్రో మిషన్ ఏ100 ప్రయోగం!



అమరావతి జనవరి 28ఆంధ్ర ప్రగతి : స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ, అత్యంత్తమ భారత అంతరిక్ష పరిశోధన సంస్థగా ఎదిగిన ఇస్రో.. తన 100వ ప్రయోగాన్ని బుధవారం చేపట్టనుంది. రాష్ట్రం లోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6.23 గంటలకు జీఎస్ ఎల్వీ-ఎఫ్15 రాకెట్ నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి ఎగరనుంది. దేశీయంగా తయారు చేసిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా.. మిగతాది4లో...

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్‌పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ.3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్‌పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. 'అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం అన్నారు. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.. అనంతరం నటుడు చిరంజీవి మాట్లాడుతూ రాందేవ్‌ను కొనియాడారు. 'పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు. మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. మన హైదరాబాద్‌లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం. ఆయన వ్యాపారవేత్తగా కాకుండా కళాకారుడిగా కనిపించారు' అని చిరంజీవి అన్నారు. ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం అవుతుందని, ఒక కళాఖండంగా మిగిలిపోతుందని చిరంజీవి అన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి మొక్కలు, కళాకృతులు చూస్తుంటాం. ఇండియాకు తీసుకెళ్తే బాగుండని అనిపించేది. ఇక్కడ హైదరాబాద్ శివారులో అవి లభిస్తున్నాయంటే, చాలా ఆనందంగా ఉంది. మా ఇంటి దగ్గర నేను రోజూ కూర్చొనే ప్రదేశంలో బయటకు కనపడకుండా ఫెన్సింగ్‌లా డిజైన్



చేయమంటే, రాందేవ్ అద్భుతంగా చేసి ఇచ్చారు. నా ఇంటి చుట్టూ చాలా చక్కని చెట్లు పెట్టుకున్నా. రాందేవ్ 'కొత్తగా మొక్కలు వచ్చాయి చూస్తారా' అని అడుగుతూ ఉంటారు. ఒకప్పుడు వాటి ధరలు వేలు, లక్షల్లో ఉండేవి. ఇప్పుడు కోట్లలో ఉంటున్నాయి. అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది. కొనలేనేమో అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రితో ఇక్కడకు వచ్చి, చూస్తే ఇవన్నీ కొనేయాలనిపిస్తోంది' 'ఇలాంటి వాటిని పెట్టాలంటే వ్యాపార దృక్పథం ఉంటే సరిపోదు. అందుకే రాందేవ్‌లో ఒక ఆర్టిస్ట్‌ను చూస్తా. మొక్కలపై అంత ఇష్టం లేకపోతే దాదాపు పాతికేళ్లు ప్రయోగాలు చేస్తూ, విదేశాల్లో ఉన్న అరుదైన మొక్కలను సైతం ఇక్కడకు తీసుకొచ్చి, ఇది సాధ్యమే అని నిరూపించారు. ఎక్స్‌పీరియంలోని శిలాకృతులు మన హైదరాబాద్‌కు అందం తీసుకొస్తాయి. డబ్బులు, స్థలం ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ చేద్దామని అనుకుంటారు. ప్రభుత్వ అనుమతి తీసుకుని, పెద్ద మల్టీస్టోర్ బిల్డింగ్ కడితే, తరాలు నిలిచిపోతుంది. కానీ, రాందేవ్ తన మదిలో ఉన్న దాన్ని వాస్తవంలోకి తీసుకొచ్చారంటే నిజంగా హ్యాట్సాఫ్. 'ఇది షూటింగ్స్‌కు ఇస్తారా రాందేవ్' అని అడిగితే, 'ఫస్ట్ మీ మూవీ షూట్ అయితే ఇస్తా' అన్నారు. ఇప్పుడు కొత్త హీరోయిన్‌ను తీసుకొచ్చి స్టెప్పులు వేయాలంటే ఈ ఎండలో ఎలా ఉంటుందో. వచ్చే శీతాకాలంలో చూద్దాం. ఈలోగా వర్షాలు పడి, మరింత పచ్చదనం పెరుగుతుంది. ఒకట్రెండు ఏళ్లలో కంటికి ఇంపుగా ఉంటుంది. ప్రభుత్వం కూడా రాందేవ్ ఆలోచనలకు సహకారం అందించి, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎక్స్‌పీరియం హైదరాబాద్‌కు అద్భుతమైన ల్యాండ్ మార్క్ అవుతుంది. హైదరాబాద్ ఇల్లు అనుకుంటే, ఇంట్లో చక్కని పెయింటింగ్ పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఈ రోజు ఎక్స్‌పీరియం అలాంటిది' అని చిరంజీవి అన్నారు.

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

**ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడి**

అమరావతి, **జనవరి 28 ఆంధ్ర ప్రగతి** : ఆంధ్రప్రదేశ్ లో రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు. వీటిని అరికట్టడానికి జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ ను నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించి తద్వారా నేరస్థుల బారిన పడకుండా జాగ్రత్తపడేలా చూస్తున్నామని వివరించారు. ఇటీవల చిన్నపిల్లలపై, వృద్ధులపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, ఇది సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమని డీజీపీ అన్నారు.

గంజాయి నివారణకు ఈగల్..

రాష్ట్రంలో గంజాయి ఎక్కడ పట్టుబడినా మూలాలు మాత్రం ఉత్తరాంధ్రలోనే ఉంటున్నాయని డీజీపీ చెప్పారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ సంస్థను ఏర్పాటుచేసి ఎక్కడికక్కడ నియంత్రిస్తున్నట్లు వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా గంజాయి నిర్మూలన కోసం క్యాబినెట్ మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసిందని డీజీపీ గుర్తుచేశారు.

టెక్నాలజీ సాయంతో నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. ఎక్కడ ఎలాంటి నేరం జరిగినా ఏదో ఒక కెమెరాలో రికార్డయ్యేలా సీసీ కెమెరాలను అమర్చుతున్నామని చెప్పారు. మార్చి 1 నాటికి మొత్తం లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ఆ దిశగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం దాతలు, ప్రజల సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు.

# పార్టీకోసం కష్టపడ్డ వారికే పదవులు

(మొదటి పేజీ తరువాయి)

పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు. 7 నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్న చంద్రబాబు ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని, ఈ విషయంలో వైకాపా తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాల ని నేతలకు సూచించారు. మెంబర్ షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై వారితో చర్చించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వద్దకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పనిచేయాలని నిర్దేశిరచారు. ఏడు నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామని.. ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని... ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని ఆదేశించారు. గత 5 ఏళ్లు కార్యకర్తలు తిరుగులేని పోరాటం చేశారని.. వారి కష్టం ఫలితమే మొన్నటి ఎన్నికల విజయమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను ఎప్పుడూ గౌరవించుకోవాలని... ఎన్నికలు అయిపోయాయి తాను ఎమ్మెల్యే, ఎంపి అయిపోయాను అని ఎవరూ భావించవద్దన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఖ।సనితినిజీనితి ఃజీతి ఖ।బితిబితినీని: పేర్నినాని ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో ఏం జరిగిందంటేవ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలన్నారు. పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలని... అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలని వెల్లడించారు. ఏ స్థాయి వారు అయినా క్యూబ్స్‌లో మెంబర్‌గా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని తెలిపారు.మెంబర్‌షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు.. జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని.. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలని అన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలని.. భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలని ఇదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తామని... భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టామని... రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# నేడు ఇస్రో మిషన్ ఏ100 ప్రయోగం!

ఎన్వీఎస్-02 అనే శాటిలైట్‌ను ఇస్రో అంతరి క్షంలోకి పంపించనుంది. అయితే ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ మంగళవారం తెల్లవారు జామున 2.52 గంటలకు ప్రారంభం అయింది. 27 గంటల పాటు కొనసాగ నున్న ఈ కౌంట్‌డౌన్.. రేపు ఉదయం 6.23 గంటలకు ముగిసిన తర్వాత నింగిలోకి ప్రవేశించనుంది. ఈ జీఎస్‌ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ప్రయోగం కోసం ఇప్పటికే దాన్ని షార్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ వద్దకు తరలించారు. జీఎస్‌ఎల్వీ సిరీస్‌లో ఈ జీఎస్‌ఎల్వీ- ఎఫ్15 రాకెట్.. 17వది కాగా.. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్ కావడం గమనార్హం. ఈ ప్రయోగం ద్వారా ఎన్వీఎస్-02.. ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో శాస్త్ర వేత్తలు ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగం ద్వారా దేశీయ నావిగేషన్ వ్యవస్థ.. నావిక్ మరింత విస్తృతం కానుందని సైంటిస్ట్‌లు వెల్లడించారు.

# జగన్ పాలనా వైఫల్యాలనుంచి కోలుకునేలా కృషి

**ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలుకు చర్యలు**

**మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**

గుంటూరు,, **ఆంధ్ర ప్రగతి** : జగన్ పాలనలోని వైఫల్యాల నుంచి ఏపీ కోలుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించామని అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో జరగాల్సిన అంశాలపై జలవనరులు, వ్యవసాయం, నగర అభివృద్ధిపై సమీక్ష చేశామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజధాని జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉండటం జిల్లా అభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతుకు సంపూర్ణ సహకారం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయని చెప్పారు. కౌలు రైతులకు కావాల్సిన రుణసదుపాయలపై బ్యాంకర్లతో మాట్లాడామని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయన్నారు. గుంటూరు నగర అభివృద్ధిపై కూడా కొన్ని సమస్యలు చర్చకు వచ్చాయని.. వాటిపై కూడా దృష్టి పెట్టి త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలకు ఇక శుభం కార్డే

(మొదటి పేజీ తరువాయి)

సూపర్ సిక్స్ సూపర్ ప్లాఫ్ అని ఎద్దేవా చేశారు. నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పారని చంద్రబాబుపై షర్మిల మండిపడ్డారు. పథకాలు కావాలంటే ఆదాయం పెంచాలంటున్నారని.. మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లుంది చంద్రబాబు తీరు అని విమర్శించారు. నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారని ఆరోపించారు. 50 లక్షల మంది అన్నదాతలను వంచించారని.. 80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారని.. కోటిన్నర మంది మహిళలను మోసం చేశారని.. 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని, గత వైసీపీ ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని చంద్రబాబు చెప్పారని షర్మిల గుర్తుచేశారు. జగన్ ఆర్థిక ఘోరమే నిదర్శనమని చెప్పే బాబు గారు.. ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా ఈ ఆర్థిక విధ్వంసం, ఘోరమని నిలదీశారు. 'సూపర్ సిక్స్' పథకాల రూపకల్పనలో కనపడలేదా రాష్ట్ర ఆర్థిక భారమని ప్రశ్నించారు. రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే అని గుర్తుచేశారు. కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరేనని.. తీరా ఓట్లు పడ్డాక ఇచ్చిన హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్టడం లేదని సాకులు వెతకడం మాని.. పథకాల అమలుపై దృష్టి పెట్టాలని ఏపీ కాంగ్రెస్ తరఫున షర్మిల డిమాండ్ చేశారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు.. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోదీని పట్టుబట్టాలన్నారు. పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగాలని.. నీతి ఆయోగ్ చెప్పినట్లుగా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయం ఏ కోటకు మళ్ళిందో తేల్చాలన్నారు. పథకాలకు కేంద్రం డబ్బులివ్వకపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని సూచించారు.

# ఈ పిటిషన్‌పై ఒక్క మాట మాట్లాడిన జరిమానా వేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఈ పిటిషన్‌పై వాదించడానికి ఎలా వచ్చారని లాయర్ మహేంద్రసింగ్‌ను జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. ఏపీ సీఎం చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన కేసులను సీబీఐకి బదిలీ చేయాలని, ఆయన ప్రస్తుతం సీఎంగా ఉన్నారని కేసులను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఒక్క మాట కూడా వినకుండానే ఈ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఇది పూర్తిగా పనికిమాలిన పిటిషన్ అంటూ జస్టిస్ బేలాయం త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సీఐడీ నమోదు చేసిన ఏడు కేసులు సీబీఐకి బదిలీ చేయాలని ఏపీ హైకోర్టు న్యాయవాది బీ బాలయ్య పిటిషన్ దాఖలు చేశారు. బాలయ్య తరఫున సీనియర్ లాయర్ మహేందర్ సింగ్ వాదనలు వినిపించేందుకు ముందుకు రాగా.. ఆయనపై కూడా జస్టిస్ త్రివేది తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీ జరిమాన విధిస్తామని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను వాదించేందుకు మీలాంటి సీనియర్ న్యాయవాది ఎలా వచ్చారని కూడా ప్రశ్నించారు. వెంటనే ఆ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది.

# వచ్చే నెలలో మోదీ అమెరికాలో పర్యటిస్తారు: ట్రంప్

మోదీతో ఏం మాట్లాడారని అమెరికా మీడియా ప్రశ్నించగా ట్రంప్ స్పందిస్తూ.. మోదీ తనకు చిరకాల మిత్రుడని, ఇండియా అమెరికాల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మోదీని వైట్ హౌస్ కు ఆహ్వానించానని, బహుశా వచ్చే నెలలో ఆయన అమెరికా వస్తారని ట్రంప్ వివరించారు.కాగా, మోదీ, ట్రంప్ మంచి స్నేహితులు. ట్రంప్ తన మొదటి పదవీ కాలంలో చివరి విదేశీ పర్యటనను భారత్ లోనే చేయడం విశేషం. 2020 ఫిబ్రవరిలో ట్రంప్ అహ్మదాబాద్ లో పర్యటించారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఈ నెల 21న ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన విదేశీ అధినేతలు ట్రంప్ కు ఫోన్ లో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# 2022-24 కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయి : ఏఎస్ఈఆర్

**విద్యా ప్రమాణాలపై ఏఎస్ఈఆర్ నివేదిక**

(మొదటి పేజీ తరువాయి)

2018-24 మధ్య విద్యా ప్రమాణాలపై ఏఎస్ఈఆర్ (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) నివేదికలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 2022-24 మధ్య కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారినట్టు ఏఎస్ఈఆర్ పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు గణితంలో వెనుకబడి ఉన్నారని నివేదిక తెలిపింది. వారికి లెక్కలు చేయడం కూడా రావడంలేదని పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే 6 నుంచి 14 ఏళ్ల పిల్లలు 2018లో 63.2 శాతం ఉంటే... 2024 నాటికి అది 61.8 శాతానికి తగ్గిందని వివరించింది. 15 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల పాఠశాల నమోదు శాతం కూడా 2018లో 9 శాతం ఉంటే... 2024లో మరీ దారుణంగా 1.3 శాతానికి పడిపోయిందని ఏఎస్ఈఆర్ వెల్లడించింది. 3వ తరగతి చదివే పిల్లల్లో 2వ తరగతి పాఠ్యపుస్తకాలు చదివే సామర్థ్యం ఉన్న వారు 2018లో 22.4 శాతం ఉంటే... 2022లో 10.4 శాతానికి పడిపోయినట్టు వివరించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 29 జనవరి 2025

# 20 సూత్రాల కార్యక్రమాలను పటిష్టంగా అమలుపరచండి

## -లక్ష్యసాధనలో వందశాతం ఫలితాలు సాధించాలి.

### -20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్.






ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు ప్రాజెక్టుల అమలు పటిష్టంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 20 సూత్రాల ఫార్ములా కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్మన్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా అధికారులు సమన్వయంతో పటిష్టంగా అమలు చేసి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నిర్లక్ష్యం చేసి సరిగ్గా పనిచేయకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అధిక భారం పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వికసిత్ నంద్యాల జిల్లాగా రూపుదిద్దేందుకు అధికార యంతరంగం కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 113 కోట్ల రూపాయలకు గాను 92 కోట్లు ఖర్చు పెట్టారని ఇంకా 21 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని నిధులు మురిగిపోకుండా ప్రణాళిక విధంగా ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయంలో తేడాలు ఉన్నందున విచారణ చేయాల్సిందిగా చైర్మన్ జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఉపాధి వేతన దారుల కూలీ 300 రూపాయలు అయితే జిల్లాలో సగటున 246 రూపాయలు మాత్రమే వుందని దినసరి సరాసరి రేటును పెంచేందుకు సరైన చర్యలు తీసుకోవాలన్నారు.

జల జీవన్ మిషన్ కింద బోర్లపై ఆధారపడకుండా దీర్ఘకాలికంగా నీటి వనరుల లభ్యత ఉందో దాని ఆధారంగా జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలన్నారు. 400 కోట్లతో 1568 పనులు ప్రారంభించగా అందులో 1203 పనులు రద్దు చేసిందన్నారు. చేపట్టిన పనుల నాణ్యత పై పరిశీలించాలని చైర్మన్ సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రహదారి రహదారుల నిర్మాణాల పనులు వేగంగా జరగాలన్నారు. స్వయం సహాయక బృందాల మహిళలను లక్షాధికారులు చేయాలన్న లక్ష్యంతో లక్పతి దీధిస్ పథకంలో భాగంగా జిల్లాలో 86,799 మందిని లక్షాధికారులుగా మార్చేటువంటి కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సంబంధించి 46,626 గృహాలు మంజూరు కాగా ఇప్పటికీ 27,126 ఇల్లు పూర్తయ్యాయని, పూర్తి చేసిన కాలనీల్లో జీవనానికి అవసరమయ్యేలాగా విద్యుత్, నీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పి ఎం ఏ వై గ్రామీణ ప్రాంతాలలో 12,689 గృహాలకు గాను 2822 పూర్తయ్యాయని, 11680 టిట్కో గృహాలకు గాను పూర్తయిన 5000 గృహాలను లబ్ధిదారులు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను ప్రభుత్వానికి నివేదించి పనులు చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీటి సరఫరా కోసం అమృత్-1 కింద 158 కోట్ల అంచనాలతో కేటాయించిన 98 పనులకు గాను 144 కోట్లు ఖర్చు చేసారని పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత-2 కింద మంజూరైన నిధులను సద్వినియోగపరిచి గతంలో పూర్తికాని పనులను కూడా పూర్తి చేయాలన్నారు. నంద్యాల పట్టణంలో 72,000 గృహాలకు గాను 69 వేల గృహాలు కొళాయి కనెక్షన్లు ఉన్నాయని మిగిలిన వాటికి కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డోన్ మున్సిపాలిటీలో అమృత్-2 ద్వారా నీటి సరఫరా కోసం 23.56 కోట్లు,





బేతంచెర్ల లో 45 కోట్లు కేటాయించారని పనులు వేగవంతం చేసి త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచడంతో పాటు స్వయం సహాయక బృందాల సభ్యులతో అనుసంధానం చేసి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు ఈ పథకం కింద ఇప్పటి వరకు 82,414 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. పీఎం కుసుం ద్వారా నాణ్యమైన, నిరంతరాయ వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ప్రవేశపెట్టిన పథకంపై ప్రత్యేక దృష్టి సాధించాలని చైర్మన్ ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద గత ఐదు సంవత్సరాల్లో నష్టపోయిన రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందలేదన్నారు. ప్రతి యూరియా బ్యాగ్ పై 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. జిల్లాలో సంవత్సరానికి లచ్చమెట్రీ టన్నుల యూరియా పైన సబ్సిడీ అందుతోందని చైర్మన్ వివరించారు. నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలను పర్యాటక రంగానికి అనుసంధానం చేసి స్పిరిచువల్ టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నల్లమల్ల అడవులలో వైల్డ్ లైఫ్ సెంచురీ, జంగిల్ సఫారీ కి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని 11300 వీధి వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. పీఎం విశ్వకర్మ 18 రకాల చేతివృత్తుల పనివారలకు కూడా రుణాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎం ను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రగోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో పనులు లేక కూలీలు వలస వెళుతున్నారని ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నంద్యాల జిల్లా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యారేజ్ నిర్మిస్తే సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 టీఎంసీల నీరు నిలువ ఉంచుకోవచ్చని దీంతో నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యారేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పథకాల నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. జిల్లాల పునర్విభజనలో నంద్యాల జిల్లాకు అన్యాయం జరిగిందని అన్ని రంగాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించండి.

## -కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నుండి రుణాలు పొందిన వారు పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో 176మంది మహిళలకు 25 లక్షల63వేల రూపాయల రుణాలను చైర్పర్సన్ చేతులమీదుగా అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ ఎ మాట్లాడుతూ...గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా మహిళా సహకార్ బ్యాంక్ను నిర్వహిస్తూ పేదింటి మహిళల ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. మహిళా సాధికారతకు చేస్తున్న సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ శిల్పా మహిళా సహకార్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని గుర్తు చేశారు. రుణాలు పొందిన మహిళలు పరస్పర సహకారం అందించుకొని సకాలంలో రుణాలను తిరిగి చెల్లించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. భవిష్యత్తులో మరింత మందికి రుణాలను అందిచేందుకు సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి సహకారం అందించాలని, తాము చేస్తున్న సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# చాపిరేవుల బాధిత కుటుంబాలకు పరామర్శ.

## -గ్యాస్ సిలిండర్ పేలుడు బాధితులకుఆర్థిక సాయం అందజేసిననాగిని రవిసింగారెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 28: నంద్యాల మండలం చాపిరేవుల లో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఓ ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా 8 మందికి కాలిన గాయాలు అయ్యాయి. గాయాలతో ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటన విషం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ సతీమణి నాగిని రవి సింగారెడ్డి ప్రమాద బాధితులను కలిసి వివరాలను తెలుసుకొని, పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు వైద్య అధికారులను ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరడం జరిగింది. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా నాగిని రవి సింగిరెడ్డి మాట్లాడుతూ... ప్రమాదం జరగడం దురదృష్ట కరమని, ప్రమాద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరడం జరిగింది. మృతుల కుటుంబాలకు, బాధితులకు ప్రభుత్వము ఆర్థికంగా సాయం అందించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఆదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి,సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలి.

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు.






ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
నంద్యాల లోని బీసీ భవన్ నందు బీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు,రాష్ట్ర నాయకులు విజయగౌరీ, బాలచంద్రుడు, కుమ్మరి ప్రసాద్, నాగేంద్ర యాదవ్, వేంపేట రాంబాబు, వి వెంకటేశ్వర్లు, గోవింద నాయుడు, శివప్రసాద్, కృష్ణాజి రావు రఘురాం యాదవ్ రాజు, గుర్రప్ప, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, నందికొట్కూరు నియోజకవర్గ అధ్యక్షుడు, యాదవ్, రమణయ్య, రాజేంద్ర కల్లూరు కుమారు, వెంకట్రాముడు, శివ, నాగన్న, నాగరాజు, రామకృష్ణ, గురు సాహెబ్ పాల్గొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ విస్తరణలో భాగంగా నంద్యాల పార్లమెంటు ఇన్చార్జిగా నాగేంద్రను వర్కింగ్ ప్రెసిడెంట్ గా పృథ్వి రాజును యువజన కార్యదర్శిగా మధును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా, కేంద్ర ప్రభుత్వ స్థాయి లో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, బీసీలు అన్ని కులాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయపరంగా ఎదగడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని నెలకొల్పడం జరిగింది. ఉద్యమ ఫలితంగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు బీసీలకు రక్షణ చట్టం తెస్తానని చెప్పడం జరిగింది. బీసీలలో అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం, 37 వేల కోట్లు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ను ఇస్తానని చెప్పడం జరిగింది. అన్ని జిల్లాల్లో బీసీ భవన నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. నామినేటెడ్ పోస్టులు బీసీలకు 50% శాతం ఇస్తాను అని చెప్పడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ప్రభుత్వం 24% ఇస్తే, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పడం జరిగింది. బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రబాబునాయుడు గారికి లోకేష్ బాబు గారికి ప్రత్యేక ధన్యవాదములు ఈ సందర్భంగా తెలియజేశారు. బీసీల యొక్క డిమాండ్లను కూటమి ప్రభుత్వానికి ఇంతకుమునుపే సమర్పించడం జరిగింది. దానిని శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని ఈ సందర్భంగా నేను చేస్తున్నాం అలాగే బీసీల కులగననా వెంటనే చేపట్టి పార్లమెంటుకు పంపాలని విన్నవిస్తున్నాం.

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి.

## -డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
దివ్యాంగులకు మోటార్ఏజ్ బ్యాటరీ సైకిల్స్, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్ , చంక కర్రలు తదితర దివ్యాంగుల సహాయ పరికరాలు అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అదేవిధంగా చర్య తీసుకోవాలని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి గారికి నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి దివ్యాంగుల సహాయ పరికరాలు అంధక దివ్యాంగులు చాలా ఇబ్బంది పడుతున్నారని, కనీసం జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో కూడా దివ్యాంగులకు ట్రై సైకిల్స్ వీల్ చైర్లు చంక కర్రల కొరత ఉండడంవల్ల దివ్యాంగులకు ఎలాంటి సహాయ పరికరాలు అందడం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించి దివ్యాంగులకు న్యాయం చేయాలని ఆయన ఎంపీ ని కోరారు.స్పందించిన నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి గారు త్వరలో జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖను విజిట్ చేసి దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దివ్యాంగుల సహాయ పరికరాలు అందే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ , సహాయ కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులు ఖాదర్ బాషా బాల తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రవార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రముఖులు.

-చంద్ర వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన వన్ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి.
-చంద్ర వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆర్టీసీ డీఎం ఏ గంగాధర్.



ఆంధ్రప్రగతి నంద్యాల, జనవరి 28: ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున చంద్రవార్త దినపత్రిక 2025 క్యాలెండర్ ను సోమవారం వన్ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో పత్రికలు విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపించాలని అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం చంద్రవార్త క్యాలెండర్ ను ఆర్టీసీ డిఎం ఏ గంగాధర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా పనిచేయాలని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, అప్పుడే జర్నలిజానికి పత్రికలకు విలువని అన్నారు, ఈ కార్యక్రమంలో చంద్రవార్త ప్రతినిధి రామన్న, పాత్రికేయ మిత్రులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మదరసా ఉపాధ్యాయులకు నిలిచిపోయిన వేతనాలకు త్వరలో పరిష్కారం.

-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 28:
రాష్ట్రంలోని మదరసాల్లో సర్వ శిక్ష అభియాన్ కు అనుబంధంగా విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు పెండింగ్ వేతనాల చెల్లింపు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం అమరావతి లోని సచివాలయం మంత్రి పేషీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ ను మదరసాలలో సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. గత ఐదు సంవత్సరాలుగా తమకు జీతాలు ఇవ్వకుండా సర్వ శిక్ష అభియాన్ నిలిపివేసిందని , ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్యా,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ గారితో చర్చించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు, ప్రజాభిప్రాయాల సంతృప్తి తదితర అంశాలపై మైనారిటీ, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం మంత్రిత్వ శాఖల మంత్రులు చర్చించారు. న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేషీ లో బీసీ సంక్షేమ, చేనేత శాఖ మంత్రి ఎస్ సవితమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి లు సమావేశమయ్యారు. గత ప్రభుత్వ అరాచక పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు క్షేత్రస్థాయిలో ప్రజల చెంతకు చేరే విధంగా వెనుకబడిన, మైనారిటీ సంక్షేమ శాఖలు సమన్వయంతో, సమిష్టితో ముందుకు సాగాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు ఇచ్చేందుకు పోటీ పడ్డ భాధితులు.

-త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు గట్టి బందోబస్తూ మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాధితుల దరఖాస్తుల స్వీకరణ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
ఎంపీ శబరమ్మా మా వినతులు తీసుకొని అధికారుల ద్వారా పరిష్కారం చూపించు అంటూ మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ కు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది భాధితులు వినతి పత్రాలతో తరలిరావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం కిటకిటలాడింది. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు ఇచ్చేందుకు భాధితులు పోటీ పడడంతో తీవ్ర వత్తిడి కావడంతో పరిస్థితిని గమనించిన నంద్యాల త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు పోలీస్ బందోబస్తూ మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించారు.ఆత్మకూరు మండలం ముష్టపల్లె, సిద్దపల్లె, పెద్ద అనంతపురం గ్రామస్థులు కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి నిర్మాణం వల్ల మా గ్రామాలకు ప్రస్తుతం ఉన్న రహదారి మూసుకుపోతుందని, మండల కేంద్రం ఆత్మకూరుకు వచ్చేందుకు అదనంగా మూడు కిలోమీటర్లు దూరం చుట్టూ తిరిగి వెళ్లి, రావాల్చి వస్తుందని నేషనల్ హై వే అధికారుల ద్వారా మా గ్రామాల సమస్యకు పరిష్కారం చూపాలని, నంద్యాల మండలం అయ్యాలూరిమెట్ట వద్ద 167 కె జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు, స్థలాలు జీవనధారం కోల్పోతు న్నామని, ముళ్ల చెట్లతో ఉన్న చక్కెర ఫ్యాక్టరీ భూములకు గజం రూ. 5000 వేలు, 40 ఏళ్లుగా నివాసం ఉన్న మా పక్కా ఇళ్లకు గజం రూ. 1500 లు ఇవ్వడం అన్యాయం అని మాకు పరిహారం పెంచి ఇప్పించాలని అయ్యలూరు మెట్ట భాదిత మహిళలు ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు డి పి మస్తాన్ వలి ఆధ్వర్యంలో దివ్యాంగులు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ వారు అర్హులైన వికలాంగులకు బ్యాటరీ సైకిల్లు, వినికిడి మిషన్లు, చేతి కర్రలు, సెల్ ఫోన్లు, ల్యాఫ్ ట్యాప్ లు తదితర ప్రభుత్వం అందించేవి ఇవ్వడం లేదని వాటిని ఇప్పించి దివ్యాంగులకు మనో దైర్యం కల్పించాలని ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. ఇలా గ్రామ సమస్యలు, వ్యక్తిగత, ప్రభుత్వం నుంచి రావాల్చిన నిధుల బకాయి తదితరు సమస్యలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి వినతి పత్రాల రూపంలో భాధితులు అందించారు. మీ అందరికి అధికారుల ద్వారా దశల వారిగా పరిష్కారం చూపుతానని ఎంపీ శబరి భరోసా ఇచ్చారు.

# ఒక వైపు శ్రీశైలం రిజర్వాయర్ లో నీళ్లు లేకుండా ఖాళీ చేస్తారు.

మరో వైపు జల్ జీవన్ మిషన్ ద్వారా రిజర్వాయర్ల తో తాగునీటి సరఫరానా ఇది ఎలా సాధ్యం.?

సిద్దేశ్వరం వద్ద కృష్ణానది పై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణమే.

-సాగు, తాగు నీటికి శాశ్వత పరిష్కారం. -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 28:
విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని తీసుకెళ్తూ శ్రీశైలం ప్రాజెక్టును ఒక వైపు ఖాళీ చేస్తూ మరో వైపు జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లా లోని ఐదు రిజర్వాయర్లతో అనుసంధానం చేసి ప్రజలకు తాగునీరు అంటున్నారు, నంద్యాల జిల్లా అలగనూరు రిజర్వాయర్ ప్రధానకట్ట కుంగి, ఇదేళ్ళుగా అలగనూరు రిజర్వాయర్ లో చుక్క నీరులేదు, నీరు ఉండాల్సిన చోటా రిజర్వాయర్ లో పశువులు మేపుకుంటూ కొందరు పొలాలు సాగుచేసుకుంటున్నారని ఇలా రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలో ఉండాల్చిన టీ ఎం సి ల నీరు నిల్వ ఉంచడానికి అవకాశం లేదు, ఉన్న నీటిని రైతుల ఆయకట్టు సాగుకు, పరిశ్రమలకే సరిపోవడం లేదని, జల్ జీవన్ మిషన్ నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి, స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యం నెరవేరడం లేదని, ప్రధానమంత్రి మోడీ లక్ష్యం నెరవేరాలంటే నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానది పై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయడమేనని, దీంతో సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 టీఎంసీ ల నీరు నిలుస్తుందని, నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అంది సాగు, తాగునీరు అందుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెయింటనరీ హాల్ లో 20 సూత్రాల పథకం అమలు పై రాష్ట్ర చైర్ ఫర్సన్ లంకా దీనకర్ అధ్యక్షతన , నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ విష్టుచరణ్ తదితర జిల్లా స్థాయి అధికారులతో విసృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వస్తావ పరిస్థితులకు అనుగుణంగా అధికారులు అంచనా వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సక్రమంగా నివేదికలు అందించి నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన భాధితులకు పథకాలు అందేలా చూడాలని, గత వైసీపీ పాలనలో కేవలం వైసీపీ నాయకుల లబ్ధికోసం జల్ జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారని, ఆలాంటి పొరపాటు మళ్ళీ మా ఉమ్మడి ప్రభుత్వంలో జరుగకుండా చూడాలని అధికారులను ఎంపీ శబరి కోరగా 20 సూత్రాల పథకం అమలు రాష్ట్ర చైర్ ఫర్సన్ లంకా దినకర్ వెంటనే జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్. ఈ మనోహర్ ను ఎంపీ, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ ల మాటలు విన్నారుగా గత ప్రభుత్వ తప్పిదాలు మళ్ళీ జరుగకుండా చేస్తూ జల్ జీవన్ మిషన్ నంద్యాల జిల్లాలో సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా అమలు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# వి వో ఎ ల ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

-వివో ఎలా మూడు సంవత్సరాల కాల పరిమితలను రద్దు చేయాలి.
-అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
ఆరు నెలలో బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని వివోఏల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ రద్దు రద్దు చేయాలని కోర్టు ఉత్తరులను అమలు పరచాలని అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు ఆపాలని జాయింట్ మీటింగ్స్ జరపాలని కోరుతూ మంగళవారం నాడు ఏపీ వెలుగు వివోఏ యానిమేటర్ల ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు వివోఏల సంఘం జిల్లా అధ్యక్షులు కే సోమన్న అధ్యక్షత వహించగా
వి వో ఏ లా సంఘం రాష్ట్ర కోశాధికారి ఏ, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శులు వి, బాల వెంకట్ డి, లక్ష్మణ్ లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివో ఎలా ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని వివో ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కులర్ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్రంలో 26 వేల మంది వివోఏలు పొదుపు సంఘాల మహిళలకు దీర్ఘకాలికంగా సేవలందిస్తున్నారని గత వైయస్సార్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు పనిచేసిన వివోఏ లను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని 2019 నవంబర్లో సర్కులర్ జారీ చేసిందని నాటి నుండి నేటి వరకు కాలపరిమితి సర్కులర్ వివో ఎలా కు ఉరితాడుగా మారిందని వెంటనే కాలపరిమితి సర్కిలను రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కోసం హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం జండర్ పేరుతో తొలగింపులు ఆపాలని తదితర డిమాండ్ల సాధనకై ఆందోళన పోరాటం నిర్వహిస్తున్నామన్నారు తెలుగుదేశం ప్రభుత్వం కాల పరిమితి సర్కులర్ ను రద్దు చేస్తామని ఎన్నికల ముందు హామీని నిలబెట్టుకోవాలని, ఆరు నెల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోర్టు ఉత్తర్వులు స్టే అమలు చేయాలని రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని, నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన వివోలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆన్లైన్ సెట్లో మార్పులు చేయాలని కొత్త సిమ్ ఇవ్వాలని, రీఛార్జి చేయించాలని స్వావలంబన అమౌంట్ను పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ వెలుగు వివోఏ యానిమేటర్స్ ఉద్యోగుల సంగం సిఐటియు జిల్లా నాయకులు వెంకటరమణ భాస్కర్, శంకరయ్య, మునుస్వామి, పుల్లయ్య, రామ్ మద్దిలేటి, నాగవర్ధన్ లు నాయకత్వం వహించగా జిల్లా వ్యాప్తంగా వందలాది మంది వివోఏలు పాల్గొన్నారు.

# నందమూరి నగర్ ని నందనవనం చేస్తాం- ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
నంద్యాల పట్టణంలోని 38వ వార్డు నందమూరి నగర్ నందు ఆంధ్రజ్యోతి , ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారు నిర్వహించిన " అక్షరం అండగా పరిష్కారమే అజండగా " కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నందమూరి నగర్ ని నందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని అన్నారు అనంతరం అక్కడ వచ్చిన ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని వాటిని మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామన్నారు . గత వైసిపి నాయకులు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా వారి సొంత సమస్యలను పరిష్కరించుకుంటూ వారి ఇంటి వరకే రోడ్డు , కాల్వలను వేసుకొని ఇతర రోడ్లను , కాల్వలను మరిచిపోయారని . నందమూరి నగర్ ను భ్రష్టు పట్టించింది వైఎస్సార్సీపీ పార్టీయే అన్నారు . తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సిసి రోడ్లు , కాల్వలు నిర్మిస్తున్నామని తెలిపారు అదే విధంగా ఇక్కడ ఉన్న మిగతా ప్రజల సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్ , బ్యూరో కొండప్ప , సర్కులేషన్ మేనేజర్, ఏబీఎన్ జిల్లా ఇన్చార్జ్ సుంకన్న , అడ్వర్టైజ్మెంట్ జిల్లా ఇన్చార్జ్ గోపాల్, వార్డు ఇన్చార్జ్ బుగ్గ రాముడు, నందం బాబురావు, మునియార్ ఖలీల్ , జనసేన నంద్యాల సమన్వయకర్త సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాజుల పల్లెలో ఉచిత వైద్య శిబిరం.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 28:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద గ్రామ వైద్యులు పాములేటి ఆధ్వర్యంలో శాంతిరాం మెడికల్ కాలేజ్,ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా పేదలకు ఉచితంగా వైద్యం అందజేశారని తెలిపారు. అవసరమైన రోగులకు రక్త పరీక్షలు,షుగర్, బిపి ,గర్భిణీ స్త్రీలకు, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. గ్రామ వైద్యులు పాములేటి మాట్లాడుతూ..ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం సీజనల్ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వైద్యులు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో శాంతిరాం ఆస్పత్రి డాక్టర్లు వి.కళ్యాణ్ బాబు, స్వరూప,తేజ నాయక్, హనీషా రెడ్డి, పూజారాణి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, బి. కిషోర్ బాబు, వై.వి రమణ, వైద్య సిబ్బంది సుబ్రహ్మణ్యం, నిర్మల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వికశిత భారత్ లక్ష్యంగా విద్యార్ధీ, యువత పనిచేయాలి.

-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28:
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల విజన్ కు అనుగుణంగా వికసిత భారత్ లక్ష్యంగా విద్యార్థులు, యువకులు పనిచేయాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో భారత రిపబ్లిక్ డే ఉత్సావాలను పురస్కరించుకొని జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో ప్రతిభ చూపిన శీలం హిమబిందు, షేక్. అమీర్ హుసేన్ లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ ఇటీవల జాతీయ స్థాయి యువజనోత్సవాలలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రతిభా పోటిల్లో నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి శీలం హిమబిందు భవిష్యత్ కోసం మౌళిక సదుపాయాలు నిర్మించడం అన్న అంశం పై, షేక్. అమీర్ హుసేన్ భారత దేశాన్ని ప్రపంచశక్తి గా మార్చడం అన్న అంశంపై ఇద్దరు నంద్యాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం గర్వకారణం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందించారు.

# రైతులకు అన్యాయం జరుగుతే ఊరుకునే ప్రసక్తి లేదు..!

**నంద్యాల టు జమ్మలమడుగు హైవే ఎక్సటెన్షన్ పనులు నిలుపుదల -నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి.**










ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 28: నంద్యాల జమ్మలమడుగు పనులు కానాల వద్ద సర్వే పనులు వైఎస్ఆర్సీపీ నాయకులకు అనుగుణంగా ఆల్రెడీ 40 ఫిట్ ఎక్సిస్టింగ్ రోడ్డు ఉన్నాకూడా మళ్ళీ వైఎస్ఆర్సీపీ వల్ల వెంచర్లకి అనుకూలంగా ఉండేవిధంగా గత ప్రభుత్వం అలైన్మెంట్ అంత మార్చి సడ్మిట్ చేయడం జరిగింది.నంద్యాల లలో లోకేష్ అన్న పాదయాత్ర లోకూడా రైతులు అందరుకూడ ఈ విషయం తెలియజేయడం జరిగింది.అప్పుడే నితిన్ గట్కరి కి లెటర్ పెట్టారు.అలన్మెంట్ లేకుండా రైతులకి ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకి తెలియజేయడం జరిగింది.అయిన కూడా ఇప్పుడు ఎగ్జిస్టింగ్ 40 ఫిట్ రోడ్డు ఉన్నాకూడా మళ్ళీ అధికారులు తీసుకొచ్చారని అధికారులతో కూడా మాట్లాడం జరిగింది.లోకేష్ అన్న కి మెసేజ్ మెట్టంగానే వెంటనే రెస్పాన్స్ అయ్యి ఇంఛార్జి మినిస్టర్ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించుకోండి అని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అన్నకు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కూలిన సలీంనగర్ బ్రిడ్జిని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 28: నంద్యాల పట్టణంలోని 35 వ వార్డు సలీంనగర్ నందు గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జి నేడు ప్రమాదవశాత్తు కూలిపోవడంతో ఆ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వారి బృందంతో అక్కడికి వెళ్లి కూలిన బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 2017 లో తెలుగుదేశం పార్టీ హయాంలో శాంక్షన్ అయిన బ్రిడ్జిని అనంతరం 2019 లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకమైన బ్రిడ్జిని నిర్మించడంతో ఈరోజు ఆ బ్రిడ్జి కూలిపోయిందని, అక్కడ జనాలు తిరగకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు బ్రిడ్జి తో పాటు దాని ఆనుకోని ఉన్న స్తంభాలు కూడా పడిపోవడంతో పెద్ద పెను ప్రమాదమే తప్పిందని తెలిపారు ఇలాంటి బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టు పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త సుధాకర్, టిడిపి వార్డు ఇన్చార్జిలు, నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# దౌలత్ ఖాన్ న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ దగ్గర నిరసన ధర్నా








ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 28: నంద్యాల మున్సిపాలిటీ సిబ్బంది మరియు మున్సిపల్ కమిషనర్ వేధింపుల వల్ల మృతి చెందిన మాజీ సైనికులు దౌలత్ ఖాన్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని మొదటగా ఏ ఎస్ పిని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. తరువాత నంద్యాల పురపాలక సంఘం ఎదురుగా నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.ఈ ప్రదర్శనలో దౌలత్ ఖాన్ న్యాయ పోరాట కమిటీ సభ్యులు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ రాష్ట్రంలోనే అవినీతి మున్సిపాలిటీలో మొదటి స్థానంలో ఉందని వీరి అవినీతి వల్ల కార్గిల్ వీరుడు మాజీ సైనికులు దౌలత్ ఖాన్ మృతి చెందారని ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

కమిటీ సభ్యులు మస్తాన్వలి మాట్లాడుతూ మంత్రి వెంటనే దీనిలో కలుగజేసుకొని దౌలత్ ఖాన్ చావుకు కారణమైన మున్సిపల్ సిబ్బందిని శిక్షించాలని మరియు ఆ కుటుంబాన్ని 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని అదేవిధంగా ఆయన కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి జీవన ఉపాధి ఇవ్వాలని కోరారు.కమిటీ సభ్యులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఆయన మృతికి మున్సిపల్ కమిషనర్ కారణమని ఆయనను శిక్షించాలని దౌలత్ ఖాన్ కుటుంబాని ఆదుకోవాలని పేర్కొన్నారు. కమిటీ కన్వీనర్ ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల ఎమ్మెల్యే మరియు మంత్రిగారి అయిన ఎన్ఎండి ఫరూక్ గారు ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని ఆ కుటుంబానికి ఆదుకొని మూడు డిమాండ్లను నెరవేర్చాలని పేర్కొన్నారు.కమిటీ సభ్యులు కే ఏ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి విచారణ జరిపించి దోషులను శిక్షించి దౌలత్ ఖాన్ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో- కన్వీనర్ షేక్ సుహిల్,మస్తాన్ ఖాన్, మజీద్ ఖాన్, అబ్దుల్ కలాం మరియు ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన ఎంఎల్ సి షరీఫ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్ పర్యటనలో భాగంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో బూత్ ఇంచార్జ్ లు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని వైఎస్ఆర్సిపి పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని భౌతిక దాడులు చేసిన తట్టుకొని తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి పార్టీని గెలిపించారన్నారు. అనంతరం ఇమాములు, మౌజోన్ ల సమస్యల పరిష్కరిస్తామని , అలాగే మైనార్టీ సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, బూతు ఇన్చార్జిలు, అభిమానులు, ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 30 యాక్ట్ ను వెంటనే ఎత్తివేయాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 28: నంద్యాల పరిధిలో 30 యాక్టును పెట్టడాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీగా వ్యతిరేకిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈరోజు నంద్యాల జిల్లా ఏఎస్పి మంద జావిలి ప్రకటన చేస్తూ నేటి నుండి నంద్యాల పరిధిలో 30 ఆక్ట్ అమల్లో ఉంటుందని ఎలాంటి ప్రదర్శనలు ఆందోళనలు చేయరాదని తెలిపారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ప్రజాస్వామిక పద్ధతికి వ్యతిరేకమని వారన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్కు, సభ స్వాతంత్రం, నిరసన తెలిపే హక్కు ఇవన్నీ కూడా హరించడమేనని వారన్నారు.ప్రజలు, ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీలు సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కు విన్నవించిన పరిష్కారం కానందుననే ఆందోళన ఉద్యమాలు చేస్తున్నారు. సమస్యల పరిష్కారం పోలీసు వారు చేస్తారా అని ప్రశ్నించారు. నంద్యాల జిల్లాలో ముఖ్యంగా నంద్యాల పట్టణంలో ఎలాంటి శాంతి భద్రతలు విఘాతం కలిగేటన్ని చర్యలు, ఉద్యమాలు లేవు. ప్రజలకు ఆటంకం కలిగే పద్ధతిలో కూడా ఉద్యమాలు లేవు. లేదా రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులు గాని, కమ్యూనియల్ ఘర్షణలు గానీ కూడా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో అనవసరంగా 30 ఆక్ట్ పెట్టి ప్రజా సమస్యలను పరిష్కారం కొరకు ఆందోళన చేయకుండా అడ్డుకోవడమేనని వారన్నారు. ప్రజాస్వామ్య హక్కులను హరించేటువంటి ఇటువంటి యాక్టు ను వెంటనే నిలుపుదల చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు టి రామచంద్రుడు, పుల్ల నరసింహ, డి లక్ష్మణ్, బాల వెంకట్ పాల్గొన్నారు.

## నవ్యయోగ సుషమ్న క్రియ యోగా కార్యక్రమంను ఘనంగా నిర్వహించిన బాల అకాడమీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 28: నంద్యాల పట్టణం లోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాలఅకాడమీ పాఠశాలలో మంగళవారం దివ్య బాబాజీ సుషమ్న క్రియ యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుసున్న క్రియ యోగ దీక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుషమ్న క్రియాయోగ ఫౌండేషన్ ఆత్మానందమయి శిష్యురాలైన శృత కీర్తి సభ్యులైన ఉషారాణి కళావతి రిటైర్డ్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ సాంబశివరావు పరమేశ్వర గ్రూప్ చైర్ పర్సన్ బి.ఆంజనేయులు రాజశేఖర్ బాలా అకాడమీ వ్యవస్థాపకులు ఎం. సి. కొండయ్య పాల్గొన్నారు. ఆత్మానందమయి శిష్యురాలైన శృత కీర్తి మాట్లాడుతూ నేటి సమాజానికి యోగా యొక్క ప్రాముఖ్యతను విశిష్టతను గురించి చాలా చక్కగా వివరించడం జరిగినది. యోగాలు ప్రధానంగా నాలుగు అంశాలు ఉంటాయని అవి ఏమనగా యోగా ముద్ర ఓంకారము శబ్దముని శ్వాసను దీర్ఘంగా భావంతో చేయడము భూమధ్య స్థానంలో దృష్టిని ఉంచడము వంటి విషయాలను గురించి వివరించి పిల్లల చేత యోగాసనాలను చేయించడం జరిగినది పాఠశాల ఫౌండర్ ఎం సి కొండయ్య నేటి విద్యార్థులకు యోగ కార్యక్రమం అనేది ఒక విలువైన ఔషధం అని మనసును మనం ఏకాగ్రతతో నిలుపుకోవడం అనేది ఒక యోగా వలన మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ యోగా మెలకువలతో ఒత్తిడిని ఎలా దూరం చేసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించిన సుషమ్న క్రియ యోగా సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు.

## మహానందిలో జరిగే కళ్యాణ మహొత్సవానికి ముందుకొచ్చిన దాతలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 28: 2025వ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే కళ్యాణ మహొత్సవంలో భాగంగా అమ్మవారి తరపున కళ్యాణ దాతలుగా ఉండేందుకు అవకాశం కల్పించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాసరెడ్డిని కోరుతూ టాంజానియా దేశములో ఉన్న మహానంది దేవస్థానం మాజీ సూపరింటెండెంట్ సీతారత్నకుమారి కుమారుడు కుర్రా వెంకయ్య చౌదరి, జయలక్ష్మి దంపతులు రూ. 1.50 లక్షలను దేవస్థానం ఖాతాకు కు జమ చేశారు. వారి అభ్యర్థనను అర్చకులు, పండితుల ద్వారా ఈఓ శ్రీనివాసరెడ్డికి అందించారు.

## డౌవలత్ ఖాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ముస్తాక్ అహ్మద్.



ఆంధ్ర ప్రగతి జనవరి జనవరి 28: మంగళవారం నాడు నంద్యాలలోనీ మాజీ సైనికులు దౌలత్ ఖాన్ గృహం నందు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రరాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్. అనంతరం వారు మాజీ సైనికులు దౌలత్ ఖాన్ కుటుంబ సభ్యులతో కూర్చొని ఈ విషయం గురించి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకొని వెళ్తాం అని అన్నారు. అదేవిధంగా నంద్యాల మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి త్వరగా చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలి అని ఆదేశించారు.

## గ్యాస్ సిలిండర్ పేలి మరణించిన, గాయపడిన వారిని చూసి దిగ్రాబాంతి వ్యక్తం.

**-ఎం వి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 28:మంగళవారం నాడు తెల్లవారుజామున చాపిరేవులలో గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు మరణం,8 మందికి గాయాలు అందులో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన ఆ కుటుంబాలను చూసి చలించిన ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న ఉదయం ఆయన అందుబాటులో లేకపోవడంతో సాయింత్రం ఆ కుటుంబాలను పరామర్శించిగ్యాస్ ఏజెన్సీ వారితో,ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని ధైర్యం చెప్పటం జరిగింది నాతో పాటు ఎంవీఆర్పీఎస్ నేతలు పట్టణఉపాధ్యక్షులుశేఖర్,మహిళా నేత పెద్దక్క,ఉద్యోగ నేతరవి,ఆర్ ఏం పి మధు ,పట్టణ నాయకులునగేష్, మండల ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య తదితరులు.



# పాత్ర కోసం ఏదైనా చేస్తావా.?

## చేదు అనుభవం గురించి నోరువిప్పిన నటి

క్యాస్టింగ్ కౌచ్ పై మరో హీరోయిన్ గళం విప్పింది. దక్షిణాది సినిమా పరిశ్రమలో ఒక డైరెక్టర్ తనను కమిట్మెంట్ అడిగాడంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆమిర్ ఖాన్ బ్లాక్ బస్టర్ మూవీ 'దంగల్'లో అమిర్ కూతురి పాత్రలో నటించిన ఫాతిమా సనా షేక్ ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కాస్టింగ్ కౌచ్ అనుభవం గురించి మాట్లాడింది 'దంగల్' చిత్రంలో నటించి ఓవర్ నైట్ క్రేజ్ తెచ్చుకుంది నటి ఫాతిమా సనా షేక్. అయితే చాలామందికి తెలియని ఈ విషయం ఏమిటంటే ఈ అందాల తార ఒక తెలుగు సినిమాలోనూ నటించింది. ' సౌత్ ఇండియన్ సినిమాల్లో నటిస్తే బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు వస్తాయి. అదే కారణంతో కొన్ని సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నాను. కానీ అక్కడ నాకు చేదు అనుభవం ఎదురైంది. హైదరాబాద్‌లో సినిమా ఆడిషన్ ఉంటుందని, ప్రొఫైల్ పంపమని నా స్నేహితుడు చెప్పాడు. అలాగని నా ఫోటోలు పంపితే.. నాకు ఫోన్ చేసిన వ్యక్తి 'ఈ పాత్ర కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా?' అని అడిగాడు. అతని ఉద్దేశం నాకు అర్థమైంది. కానీ, అర్థం కానట్టు, 'ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డాను. పాత్రకు కావాల్సినంత పని చేస్తాను' అని అన్నాను. కానీ అతను పదేపదే అడుగుతూనే ఉన్నాడు 'ఏదైనా చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా'? నేను కూడా అతని ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోలేని విధంగా సమాధానమిస్తున్నాను. కానీ చివరికి అతను చిరాకుపడి ఫోన్ కట్ చేసాడు' అని ఫాతిమా తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంది. హైదరాబాద్‌లో ఓ నిర్మాతను కలిసిన సమయంలో ' ఇక్కడ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడుతారు. మీకు తెలుసా.. ఇక్కడ మీరు కొందరిని కలవాల్సి ఉంటుంది అనేవాళ్లు. ఆ విషయం నేరుగా చెప్పేవాళ్లు కాదు. ఎలా చెప్పినా వారి ఉద్దేశమైతే అదే అని తెలిసిపోయేది' అని ఫాతిమా తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# అఖండ-2 నుంచి ప్రగ్యా జైస్వాల్ అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.



# నాగచైతన్య 'తండేల్' ట్రైలర్

నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు . ఫిబ్రవరి 7న ఈ చిత్రం విడుదల కానుంది. కాగా ఈ నేపథ్యంలో, ట్రైలర్‌ను ఈరోజు వైజాగ్‌లో విడుదల చేశారు మేకర్స్.
ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. ఇద్దరి పెయిర్ బాగుంది. ఇద్దరి ప్రేమికుల మధ్య ఉండే సంభాషణలు కూడా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. హీరో, హీరోయిన్ ప్రేమించుకోవడం, రాజు 'తండేల్' గా మారడం, మత్స్యకారుడుగా సముద్రంలోకి వెళ్లిన రాజును సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం బంధించడం... ఆ తరువాత రాజు అక్కడి నుండి ఎలా తప్పించుకున్నాడు.. నాగచైతన్య, సాయి పల్లవిలు మళ్లీ కలుసుకున్నారా? ఇలా ఇంట్రెస్టింగ్‌గా ట్రైలర్ ఉంది.
అయితే ట్రైలర్‌లో చూపించిన ఈ కథ కాకుండా సినిమాలో మరిన్ని ట్విస్ట్‌లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. అయితే కథ మొత్తం ట్రైలర్‌లో చెప్పేయడం ఈ మధ్య సినిమాల్లో సర్వ సాధారణమైంది. అయితే కొన్ని సినిమాలకు ఇదే అడ్వాంటేజీగా నిలిచింది. అయితే 'తండేల్'కు ఈ ట్రైలర్ బజ్ తీసుకొస్తుందా? సినిమాకు ఓపెనింగ్స్ ఉంటాయా? లేదా అనేది ట్రైలర్ ఆడియన్స్‌కు నచ్చడం పైనే ఆధారపడి ఉంది.



# పవన్ కళ్యాణ్ పాట సీక్రెట్ కి ముహూర్తం!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా పీరియాడిక్ చిత్రం %-%హరి హరవీరమల్లు%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. పవన్ కెరీర్ లో తొలి పాన్ ఇండియా చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే సినిమాలో పవన్ ఆలపించిన %-%మాట వినాలి%-% పాట రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. మెలోడీ సాంగ్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈపాటను పవన్ కేవలం తెలుగులోనే కాదు మిగతా అన్ని భాషల్లోనూ ఆయనే ఆలపించారు. మొత్తం ఐదు భాషల్లో పాడి శ్రోతల్ని సర్ ప్రైజ్ చేసారు. అన్ని భాషల అభిమానులకు పవన్ వాయిస్ కనెక్ట్ అయింది. అయితే ఈ పాటకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు? అసలేం జరిగింది? పవన్ పాడటానికి గల కారణాలు ఏంటి? అన్నది రివీల్ చేయడానికి మేకర్స్ డేట్ ఫిక్స్ చేశారు. జనవరి 29న మధ్యాహ్నం 2 గంటల 10 నిమిషాలకి ఆ సాంగ్ రికార్డింగ్ మేకింగ్ వీడియో లాంచ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అభిమానులు ఆ సమయం ఎప్పుడొస్తుందా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరి మేకింగ్ వీడియోలో ఉన్న సీక్రెట్ ఏంటో తెలియాలి. దీన్ని బట్టి ఈ సినిమా ప్రచారం పనులు చిన్నగా మొద లైనట్లు కనిపిస్తుంది. మొన్న పాట పాడటం.. ఆ తర్వాత ఔరంగజేబు పాత్ర పోషిస్తోన్న బాబి డియోల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయడం తెలిసిందే. వీటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకింగ్ వీడియో కూడా రిలీజ్ చేయడం విశేషం. మార్చి 28న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అంటే సినిమా రిలీజ్ కి ఇంకా రెండు నెలలు సమయం ఉన్నట్లు. ఈ సమయాన్ని ప్రచారానికి వినియోగించు కుంటున్నారు. షూటింగ్ ముగింపు దశలో ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి ఇద్దరు దర్శకులు పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. ఒకరు క్రిష్ కాగా, మరొకరు జ్యోతి కృష్ణ. అయితే ఇద్దరు వేర్వేరుగా పని చేస్తున్నారు. ప్రాజెక్ట్ నుంచి క్రిష్ ఎగ్జిట్ అయి తర్వాత జ్యోతికృష్ణ వచ్చాడు.

# 'రాజాసాబ్' తర్వాత సూపర్‌స్టార్‌తో మాళవిక..!

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో మొదటి సారి నటిస్తున్న మాళవిక మోహనన్ మరో వైపు తమిళ్, మలయాళ సినిమాల్లోనూ వరుసగా నటిస్తోంది. ఇప్పటికే కోలీవుడ్‌లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు రాజాసాబ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో రాజాసాబ్ సినిమాలో నటిస్తున్న మాళవిక మరోవైపు మలయాళ సూపర్ స్టార్, సీనియర్ హీరో మోహన్‌లాల్ సినిమాలో నటించేందుకు కమిట్ అయ్యింది. మోహన్‌లాల్ హీరోగా సత్యన్ అంతికాడ్ దర్శకత్వంలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' సినిమాలో మొదట ఐశ్వర్య లక్ష్మిని హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆమె సినిమా నుంచి తప్పుకోవడంతో ఆ స్థానంలో మాళవిక మోహన్‌ను ఎంపిక చేసినట్లుగా దర్శకుడు సత్యన్ ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా చెప్పుకొచ్చారు. అంతే కాకుండా సినిమాను ఫిబ్రవరి 10న ప్రారంభించబోతున్నామని, ఫిబ్రవరి 14 నుంచి మోహన్ లాల్ షూటింగ్‌లో జాయిన్ కానున్నట్లు ఆయన తెలియజేశారు మోహన్‌లాల్, మాళవిక కాంబోలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' అనే ఈ సినిమా పూణేలో జరిగే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందబోతుంది. ఈ సినిమాలో చింతా విష్టయ్య, సంగీత్ ప్రతాప్, సిద్దిక్, జనార్ధనన్‌లు నటించబోతున్నారు. పూణెలో సినిమా యొక్క కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లు మేకర్స్ చెప్పుకొచ్చారు. మోహన్‌లాల్ వరుసగా సినిమాలు చేస్తున్నారు. అయితే ఆయన అభిమానులు మాత్రం ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారు. సత్యన్ 'హృదయపూర్వం' సినిమాను విభిన్నంగా రూపొందిస్తాడనే నమ్మకం అందరిలోనూ ఉంది. అందుకే సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. 'రాజాసాబ్' సినిమాకి సంబంధించి మాళవిక మోహనన్ పాత్ర షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. ప్రభాస్‌తో కలిసి ఒక పాటలో ఈమె నటించాల్సి ఉంది. ఆ తర్వాత సినిమా విడుదల సమయంలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కావాల్సి ఉంది. రాజాసాబ్ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయిన కారణంగానే మోహన్‌లాల్ సినిమాలో మాళవిక మోహనన్ జాయిన్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. రాజాసాబ్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే ఇక మీదట ఈ అమ్మడికి మరిన్ని పాన్ ఇండియా సినిమాల్లో ఛాన్స్ రావడం ఖాయం. అయితే సీనియర్ హీరో మోహన్‌లాల్‌తో నటించడం వల్ల యంగ్ హీరోలు ఈమెతో నటించేందుకు ఆసక్తి చూపించరేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

